క్లుప్తంగా

ఎమ్మెల్సీకి వినతి



ధర్మసాగర్ (వేలేరు) : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొగిలిచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని పీచరలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఇతర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పరామర్శ



కమలాపూర్ : మండలంలోని మర్రిపల్లిగూడెంలో పొరండ్ల వెంకట్రాజం, పాక మురళి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం ప్రమాదంలో ఇటీవల గాయపడిన సోషల్ మీడియా సభ్యుడు బుల్‌రెడ్డిని పరామర్శించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ ఇనుగాల కిరణ్మయి విజయకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు తిరుపతి, మాజీ సర్పంచులు ఏలిమి కుమారస్వామి, పొరండ్ల రజని రమేశ్, నాయకులు కాసూరి రామ్మూర్తి, ఇనుగాల ఐలయ్య, వంగ రమేశ్, తోట స్వామి, యార ఐలయ్య, ఏలిమి రవి, కొలను రాకేశ్, సోగల శివ, చెనుమల్ల సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ : స్థానిక సర్పంచ్ ఊర రవీందర్‌రావును అతడి తండ్రి రాజేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, పీఏసీఎస్ డైరెక్టర్ ఊర సతీశ్‌రావు, పాడి ప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచ్ కిన్నెర మణి, వార్డ సభ్యులు ఆదివారం పరామర్శించారు. భూరం కొమురమ్మ మృతి చెందగా ఆమె కుటుంబాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, నాయకులు నెమరుగొమ్ముల ప్రభాకర్‌రావు, రవీందర్‌రావు పరామర్శించారు.

పునీత తెరేసమ్మ ఆలయ మహోత్సవం



దామెర : మండలంలోని ఊరుగొండలో ఫాదర్ గంగారపు సురేశ్ ఆధ్వర్యంలో పునీత తెరేసమ్మ ఆలయ మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఫాదర్ బెన్నీ, ఫాదర్ గంగారపు నవీన్, ఫాదర్ కాసు మర్రిరెడ్డి, ఫాదర్ నమిండ్ల సురేందర్, ఫాదర్ జ్వానేస్, ఫాదర్ గొలమారి రంజిత్, ఫాదర్ శేఖర్ హాజరై సమిష్టి బలిపూజను నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు బోధనలు వినిపిస్తూ భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు జన్ను కుమారస్వామి, పి.స్వామి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రేపు అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

ధర్మసాగర్ : మండల కేంద్రంలోని పెద్ద చెరువు గుట్టపై నిర్మించిన 41 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని రేపు (మంగళవారం) ఉదయం 9.30 గంటలకు ఆవిష్కరించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యుడు గుర్రపు రామేశ్వర్‌రావు తెలిపారు. గ్రామ పెద్దలతో కలిసి మండల కేంద్రంలో విలేకరులతో ఆదివారం రాత్రి ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి భక్తులు సంప్రదాయ దుస్తుల్లో రావాలని కోరారు. ధన రాశి పూజలు నిర్వహించనున్న క్రమంలో రూపాయి, బంగారు, వెండి, రాగి బిళ్లలు వెంట తెచ్చుకోవాలని చెప్పారు.

‘గౌడ’ నాయకులకు ప్రాధాన్యం కల్పించాలి

కమలాపూర్ : రానున్న ఎన్నికల్లో గౌడ కులస్తులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని గౌడ సంఘం నాయకులు రాజకీయ పార్టీలను కోరారు. హనుమకొండలో తలపెట్టిన గౌడ గర్జన సభకు మండలం నుంచి ఆ కుల ప్రజలు ఆదివారం ర్యాలీగా తరలివెళ్లారు. తొలుత గౌడ సంఘం భవనం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు జేరుపోతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొమురయ్య, నాయకులు జక్కు రాజు, తోడేటి సదానందం, బాలసాని రమేశ్, పెరుమాండ్ల పరశురాములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛభారత్’లో ప్రజలు కీలకం

కమలాపూర్: రోడ్డు ఊడుస్తున్న గౌడ కులస్తులు



ఆత్మకూరు: కేజీబీవీలో..



పరకాల : ఊడుస్తున్న చైర్‌పర్సన్, తదితరులు



పరకాల : స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని 15వ వార్డులోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కౌన్సిలర్ చందుపట్ల సుజాతరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అనిత మాట్లాడారు. పరకాలను స్వచ్ఛమైన, శుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, వార్డు కమిటీ అధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు, హాజీమీయా తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డులో..

కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు మార్త భిక్షపతి మాట్లాడారు. వార్డును కాలుష్య రహితంగా, శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దుబాసి వెంకటస్వామి, దండు సురేశ్, బూత్ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శ్రమదానం చేయగా ఎంపీపీ కాగితాల శంకర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కాసర్ల రవీందర్, ఎంపీఓ నాగరాజు, సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేశ్, తదితరులు పాల్గొన్నారు. దుర్గంపేట్‌లో సర్పంచ్ రాజేశ్వరి ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



దామెరలో..



ఐనవోలులో..

ఐనవోలు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మార్నేని మధుమతి మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించడం ద్వారానే ఆరోగ్యాన్ని పరిరక్షించుకోగలమని స్పష్టం చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీడీఓ వెంకటరమణ, ఏపీఎం నక్క కుమారస్వామి, ఈసీ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : మండల కేంద్రంలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని గౌడ సంఘం ఎదుట ఉన్న రహదారిని ఊడ్చి శుభ్రం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మౌటం పద్మకుమారి, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని తిరుమలగిరిలోని కేజీబీవీలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, ఏపీఓ రాజిరెడ్డి, సర్పంచ్ రంపీస మనోహర్, ఎస్ఓ వాసవి, తదితరులు పాల్గొన్నారు.

‘కేంద్ర’ పథకాలకు ఆకర్షితులై చేరిక

● మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

దామెర : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల శ్రేణులు బీజేపీలో చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి తెలిపారు. మండలంలోని తక్కళ్లపహాడ్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీజేపీలో కొత్తపెల్లి శివ, దాడి భిక్షపతి, కొండేటి సంపత్, బండారి ప్రభాకర్, కదారి భిక్షపతి, రాజేందర్, రమేశ్, శ్రవణ్, ధర్మతేజ, కార్తికేయ, వేల్పుల రాజు సహా పలువురు చేరగా వారికి భిక్షపతి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడారు. ప్రజలు బీఆర్‌ఎస్ మోసపూరిత పాలనతో విసిగిపోయారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని తెలిపారు. అనంతరం బీజేపీ జిందాబాద్ అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గన్ను సతీశ్, బీజేవైఎం అధ్యక్షుడు చంద్రకిరణ్, నాయకులు గోపీచంద్, రాజ్‌కుమార్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న భిక్షపతి, తదితరులు

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఆత్మకూరు : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పేద రెడ్డిల కోసం రూ.5 వేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 50 ఏళ్లకు పైబడిన పేదలకు పింఛన్ ఇవ్వాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేవూరి సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాంతాల రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కరుణాకర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా రంగారెడ్డి, మనోహర్‌రెడ్డి, కోశాధికారిగా రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సతీశ్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘పల్లె’ సందర్శన

గీసుకొండ : మండలంలోని గంగదేవిపల్లిని కేయూ పీజీ సోషల్ వర్క్(ఎంఎస్‌డబ్ల్యూ) ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులు ఫీల్డ్ స్టడీలో భాగంగా ఆదివారం సందర్శించారు. పలు కమిటీల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో గ్రామం ఆదర్శంగా నిలిచిన తీరును వారికి సర్పంచ్ గోనె మల్లారెడ్డి వివరించారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామాన్ని సందర్శించి ప్రాజెక్టు స్టడీ కోసం వివరాలు సేకరించారు.

ఉప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేయండి

● మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు వినతి

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ఉప్పల్ మండల సాధన పోరాట సమితి (జేఏసీ) నాయకులు రాష్ట్ర మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీశ్‌రావులను కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను హైదరాబాద్‌లో ఆదివారం కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సానుకూలంగా స్పందించి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో ఢిల్లీని వణికించిన ఉప్పల్ రైల్‌రోకో చరిత్ర మరువలేనిదని గుర్తు చేశారని, ఉప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమాల్లో జేఏసీ కన్వీనర్ నాయినేని తిరుపతిరావు, కోకన్వీనర్ సయ్యద్ ముజీబ్ హుస్సేన్, సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి సంపత్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్వర్గం రవి, తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు, మాజీ ప్రజాప్రతినిధులు మారపెల్లి నవీన్ కుమార్, వాణీరావు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌశిక్‌రెడ్డి, నాయకులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కమలాపూర్ హైస్కూల్ 1988-89 నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు



కన్నూర్ జెడ్పీ హైస్కూల్‌లో 1997-98 నాటి విద్యార్థులు

కమలాపూర్ : మండల కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో 1988-89, మండలంలోని కన్నూరులోని జెడ్పీ హైస్కూల్‌లో 1997-98 బ్యాచ్‌లకు చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఉమా మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో 34 ఏళ్ల తర్వాత, కన్నూరులో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు తొలుత ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుని ఆనందడోలికల్లో తేలియాడారు. చిన్ననాట విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. అనేక శ్రమకోర్చి తామందరినీ ఒక్కచోటకు చేర్చిన నిర్వాహకులకు పూర్వవిద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో పూర్వవిద్యార్థులైన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, శంభునిపల్లి సర్పంచ్ పెండ్యాల రవీందర్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది బండి కళాధర్, డాక్టర్ అంకతి ప్రవీణ్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, ఎడ్ల రాజన్న, కోడెపాక ఐలేష్, మామిడిశెట్టి చంద్రశేఖర్, కడార్ల పరమేశ్వర్, మునవర్ ఘోరీ, రామ్మూర్తి, మాచనపల్లి శ్రీనివాస్, శంకర్‌రావు, కె.శ్రీనివాస్, ఎ.విజేందర్, ఎస్.ప్రభాకర్, రమేశ్, ఎ.రాజు, కె.రాజు, వేణు, దేవేందర్‌రావు, మురళీధర్, జె.శ్రీనివాస్, విజయలక్ష్మి, సుస్మిత, శ్రీలత, సరిత, సంతోష, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని ‘ఆశా’ల నిరసన

హన్మకొండ: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న ఆశ కార్మికులు.. కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కు వద్ద వారు ఏడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. దీక్షలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వారికి నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సీహెచ్.శ్రీవాణి, ఎస్.సుభాషిని, డీ.కరుణలత, సింగారపు రమ, జక్కు స్వరూప, ఎం.రాజ్యలక్ష్మి, శోభ, లీల, ఎల్లవ్వ, శారద, తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి తహసీల్ ఎదుట..

హసన్‌పర్తి: ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని హసన్‌పర్తి తహసీల్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల దీక్ష శిబిరాన్ని రావు పద్మ ఆదివారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ శివకుమార్, బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యామ్, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి సుమన్, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

వరంగల్: మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఏనుమాముల 14వ డివిజన్ శుభం గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన పలు మహిళా సంఘాల వార్షికోత్సవాల మహాసభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని 14వ డివిజన్ సుందరయ్యనగర్‌లో ముస్లింల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

కరీమాబాద్: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 43వ డివిజన్ మామునూరు, తిమ్మాపూర్, జక్కలొద్దితోపాటు పలు కాలనీల్లో రూ.3 కోట్ల 11 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదురు అరుణతోపాటు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

శాయంపేట : బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మండలంలో రూ.25 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పులలో సర్పంచ్ గోలి మాధురి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాకే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీనే గెలిపించాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మండలంలోని పెద్దకోడెపాకలో బీసీ రోడ్డు, జీపీ భవన నిర్మాణ పనులకు, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి, కొప్పుల నుంచి మూలతాళ్ల మీదుగా పరకాలకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే నూర్జహాన్‌పల్లి నుంచి వసంతాపూర్, కాట్రపల్లి నుంచి రాజుపల్లి, హుస్సేన్‌పల్లి నుంచి మైలారం వరకు చేపడుతున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. శాయంపేటలో రోడ్డు నిర్మాణ, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులను ప్రారంభించడంతోపాటు రజక కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ చేశారు. అనంతరం పెద్దకోడెపాకలో జీపీ సిబ్బంది, ఆశవర్కర్లతో కలిసి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొని జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి రోడ్డు ఊడ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లత లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, ఎంపీడీఓ కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిలదీతలు

స్వరాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడచినా ఏ ఒక్కరికి ఉద్యోగాలు ఇవ్వలేదని కొప్పులలో మామిడి లక్ష్మి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతిలను నిలదీశారు. అలాగే దళితబంధు, బీసీబంధుపై పలువురు నిలదీశారు.

జోగంపల్లిలో..

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కాన్వాయిని ఏబీఎస్‌ఎఫ్ నాయకులు అడ్డుకున్నారు. ప్రజా సమస్యలపై నిలదీశారు. మండలంలో అంబులెన్స్ లేక ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ మండిపడ్డారు.

సంక్షేమ పాలనను ఓర్వలేకే విమర్శలు

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలనను ఓర్వలేకే కాంగ్రెస్, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని నీరుకుళ్లలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖానను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.2.50 కోట్లతో నిర్మించనున్న నీరుకుళ్ల-పోలారం రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే రూ.1.50 కోట్లతో ఒగ్లోనిపల్లె నుంచి చౌళ్లపెల్లి వరకు నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి కనబడడం లేదన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక, సర్పంచ్ అర్షం బలరాం, ఎంపీటీసీ వరుణ్‌గాంధీ, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు లేతాకుల సంజీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, నాయకులు సంపత్‌కుమార్, అర్షం మధుకర్, శ్రీధర్, మహేందర్, వేణు తదితరులు పాల్గొన్నారు.



దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

‘ముదిరాజ్’ల అణచివేతకు కేసీఆర్ కుట్ర

● సీనియర్ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న

పరకాల : ముదిరాజ్ కులస్తుల అణచివేతకు సీఎం కేసీఆర్ కుట్ర చేస్తున్నారని సీనియర్ జర్నలిస్టు చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న తెలిపారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సింహగర్జన సదస్సుకు మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా తీన్మార్ మల్లన్న, మెపా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు భూమ భిక్షపతి హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు రాష్ట్రంలోని వీలైనన్ని ఎక్కువ నియోజకవర్గాల్లో బరిలో నిలవాలని సూచించారు. మెపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడారు. తొలుత పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు శివరాజ్, పరకాల డివిజన్ అధ్యక్షుడు దశరథం, ప్రధాన కార్యదర్శి వీర్ల భాస్కర్, పట్టణ అధ్యక్షుడు కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.



పరకాల : మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

బైక్ ర్యాలీ

ఆత్మకూరు : మండలంలో ముదిరాజ్ కులస్తులు ర్యాలీగా పరకాలకు వెళ్లగా మత్స్య సంఘం చైర్మన్ బయ్య తిరుపతి మాట్లాడారు. కార్యక్రమంలో మత్స్య సంఘం ఉపాధ్యక్షుడు గుండెబోయిన భిక్షపతి, కుక్కల రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలో మెపా మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి ప్రసాద్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సింహగర్జనకు ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో పిట్టల సునీల్, కిషోర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ఉద్యోగుల అభినందన సభ



వరంగల్: స్వాతంత్ర్య దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డు పొందిన సుమారు 25 మంది పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ అభినందన సభను హంటర్‌రోడ్డులోని బీసీ నేత హాస్టల్‌లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగులను అధ్యక్షుడు కోడం రవిప్రకాష్, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి మేన శ్రీను సన్మానించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మార్గం ధర్మదేవ్, అసోసియేషన్ అధ్యక్షుడు కుసుమ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బింగి సురేష్, చేరాల మురళీకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ రాజకుమార్, ఆడెపు మల్లికార్జున్, రాజమౌళి, పిట్ట ఉమాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిందం లింగమూర్తి, గుర్రపు రాజమౌళి, కుచన రాజు, దేవులపల్లి సాయిరాజ్, సిరిమల్ల లింగమూర్తి, రమాకాంత్, తిరుపతయ్య, క్యాతం ఆనంద్ పాల్గొన్నారు.